## క్లుప్తంగా

### స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన ఆటో మెకానిక్ రావుల అంజిగౌడ్ (35) అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతిచెందాడు. అతని మరణ వార్త తెలుసుకున్న చిన్నతనంలో అతనితో పాటు కలసి చదువుకున్న తోటి స్నేహితులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు. బుధవారం దశదిన కర్మకు హాజరై రూ.80 వేల ఆర్థికసాయాన్ని అంజిగౌడ్ భార్యకు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

### నేటి నుంచి నియోజకవర్గ స్థాయి క్రీడలు

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 14, 15 తేదీల్లో కోదాడ నియోజకవర్గ పాఠశాలల స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అండర్- 14, అండర్- 17 విభాగాల్లో ఆడేందుకు బాల బాలికలు వయస్సు ధృవీకరణ పత్రాలను క్రీడల నిర్వాహకులకు అందచేయాలన్నారు. సమావేశంలో క్రీడల నిర్వాహక కార్యదర్శి ఎండి.అజీం, నియోజకవర్గ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం డివిజన్ అధ్యక్షుడు పాతకొట్ల ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

### ఎరువుల నిల్వలు తనిఖీ

కోదాడరూరల్ : కోదాడ పట్టణంతో పాటు మండలంలోని దుకాణాలు, గోదాముల్లో గల ఎరువుల నిల్వలను ఏఓ రజిని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగాయూరియా నిల్వలు, అమ్మకం రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పీఏసీఎస్ గోదాములలో 385 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

### సోనియాగాంధీ సభను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈనెల 17వ తేదీన నిర్వహించబోయే సోనియా గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, నాయకులు రామారావు, పాండునాయక్, సైదులు, జయమ్మ తదితరులు ఉన్నారు.

### వీధి కుక్కల స్వైర విహారం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం గ్రామానికి చెందిన రాంపంగు రాములు, సైదులును వీధి కుక్క వెనుక నుంచి వెంటబడి తీవ్రంగా గాయపర్చింది. వెంటనే అప్రమత్తమైన వారు చికిత్స నిమిత్తం మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఇంజక్షన్ చేయించుకున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి తక్షణమే కుక్కలను గ్రామంలో లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

### బీవీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా ముత్యాలు

నడిగూడెం : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) నడిగూడెం మండల అధ్యక్షుడిగా చాకిరాలకు చెందిన మిట్టగణుపుల ముత్యాలు నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నడిగూడెంలో ముత్యాలు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కొలిపాక కృష్ణమూర్తి, గోపి, తదితరులు ఉన్నారు.

### యువజన విభాగం అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్

గరిడేపల్లి : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి యువజన విభాగం గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని గానుగుబండ గ్రామానికి చెందిన మాతంగి కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కిరణ్‌కుమార్‌కు నియామకపత్రం అందజేశారు.

### వైభవంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లిలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతసేవ, నిత్యహోమం, గర్భాలయంలోని శ్రీమూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. కల్యాణతంతులో భాగంగా నూతన పట్టు వస్త్రాలతో స్వామిఅమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. అనంతరం మాంగల్య ధారణ నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు, ఈఓ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆటలు ఆడేదెలా..

- పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు
- స్కూల్ సమయంలో యువతను అనుమతించని ఉపాధ్యాయులు



చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డు

చిలుకూరు : యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీంతో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు చిలుకూరు మండలంలోని 19 గ్రామాల్లో 19 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. అయితే క్రీడా ప్రాంగణాలను అధికారులు ఇష్టమొచ్చిన చోట ఏర్పాటు చేయడంతో అవి ఏర్పాటు చేసిన నాటి నుంచి నిరుపయోగంగానే ఉంటున్నాయి. క్షేత్ర స్థాయిలో క్రీడా ప్రాంగణాలు యువత, విద్యార్థులకు ఉపయోగపడుతాయా లేదా అని ఆలోచించకుండా అధికారులు మొక్కుబడిగా ఏర్పాటు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోపక్క మండలంలోని గ్రామాల్లో ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఏర్పాటు చేయడంతో పాఠశాల సమయంలో యువత క్రీడలు ఆడుకునేందుకు అవకాశం లేదు. పాఠశాల పూర్తయిన తరువాత పాఠశాలలకు ఉపాధ్యాయులు గేట్లు వేసుకొని వెళ్లిపోతున్నారు. పాఠశాల సమయం పూర్తయ్యే వరకు సాయంత్రం అవుతోందని ఆ సమయంలో ఆటలు ఎలా ఆడుకోవాలని యువత అంటున్నారు. పాఠశాలలో కాకుండా గ్రామాల్లోని ఓపెన్ స్థలాల్లో ఏర్పాటు చేస్తే ఆటలు ఆడుకునేందుకు వీలుంటుందని యువత, గ్రామస్తులు అంటున్నారు. అంతేకాకుండా క్రీడా ప్రాంగణాల్లో కావాల్సిన క్రీడా వస్తువులు కూడా ఏర్పాటు చేయలేదని అంటున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడా ప్రాంగణాలకు గ్రామాల్లో విశాలంగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయాలని, క్రీడా వస్తువులు అందించాలని యువత కోరుతున్నారు.

#### నిరుపయోగంగా ఉంటున్నాయి



మండలంలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉన్నాయి. పాఠశాలల్లో కాకుండా గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే యువతకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే క్రీడా ప్రాంగణాల్లో క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలి.

– శోభన్‌బాబు, పీఈటీ, చిలుకూరు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



మోతె : సిరికొండలో వెంకన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మోతె : కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిరికొండ, హుస్సేన్‌బాద్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొడిసె వెంకన్న, రెబ్బ ఆదిలక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ**

మునగాల : మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అలుగూరి హరినాథ్‌బాబు తండ్రి బుచ్చయ్యచారి ఇటీవల మృతి చెందాడు. బుధవారం నిర్వహించిన ఆయన దశదినకర్మలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి వేర్వేరుగా పాల్గొని మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా భూలక్ష్మి దశదినకర్మలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, చెన్నారెడ్డి, నవీన్‌రెడ్డి, ఎల్.నాగబాబు, ఎల్.శ్రీను, గట్టు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు జైపాల్‌రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, సామియేలు పాల్గొన్నారు.

## ‘చెక్ యువర్ ఓటు’లో పరిశీలించుకోవచ్చు



మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ఓటరు జాబితాలో తమ ఓటు ఉందా, లేదా అని ఆన్‌లైన్‌లో చెక్ యువర్ ఓటు ద్వారా పరిశీలించుకోవచ్చని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు తొలగింపునకు సరైన ధృవపత్రాలను ఫాం–7కు జత చేసి సంబంధిత అధికారికి అందజేయాలని తెలిపారు. సమావేశంలో డీఏఓ కె.నారాయణ, డీటీ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పార్టీల నాయకులు యల్లావుల రాములు, శీలం శ్రీను, పి.హుస్సేన్, వెంకటరెడ్డి, నర్సింహారావు, నాగేశ్వరరావు, నరేష్, సంపత్‌రెడ్డి, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో వాగ్వాదం చేసుకుంటున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై పీఆర్ ఏఈ సాయిరాం వివరిస్తుండగా వేపలసింగారం ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి మధ్యలో కల్పించుకుని గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేశామని, కానీ బిల్లుల చెల్లింపులో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. దీంతో ఎంపీపీకి, ఎంపీటీసీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఎంపీపీ పైకి ఎంపీటీసీ గోపిరెడ్డి దూసుకురావడంతో బూరుగడ్డ పీఏసీఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అడ్డుకున్నారు. అలాగే గోపిరెడ్డికి మద్దతుగా జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, గోపాలపురం ఎంపీటీసీ రాజారావు బిల్లుల చెల్లింపుపై ఎంపీపీని ప్రశ్నించడంతో సభలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ గోపిరెడ్డిలు ఒకరినొకరు దుర్భాషలాడుకోవడంతో పలువురు సభ్యులు ఇద్దరిని ఆపారు. ఈ విషయంపై ఎంపీపీ మాట్లాడుతూ సమావేశం లేకుండా, రిజిస్టర్‌లో సంతకాలు పెట్టకుండా, తెల్లకాగితంపై ఐదుగురు సభ్యులు సంతకాలు చేసుకొని రిజిస్టర్‌లో అంటించిన తీర్మానం చెల్లదని సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేసిన బిల్లులను మాత్రమే అమోదిస్తామన్నారు. ఎంపీటీసీలు పెట్టిన సంతకాలు పారదర్శకంగా లేనందునే బిల్లులపై తను సంతకాలు చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో డీటీ సంధ్యారాణి, సీడీపీఓ విజయలక్ష్మీ, ఎంపీఓ లావణ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న పేదలను ఉద్దేశించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లు లేని పేదలు పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ భూముల్లో గుడిసెలను వేసుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని అన్నారు. సమావేశంలో పార్టీ హుజూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ్య, కరుణాకర్, సత్య, మరియమ్మ, పావని, మౌలాంబి ఉన్నారు.

### రేషన్ దుకాణం ప్రారంభం

మునగాల : గ్రామాల్లో రేషన్ డీలర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి బియ్యం పంపిణీ చేయాలని రేపాల గ్రామ సర్పంచ్ పల్లి రమణ కోరారు. బుధవారం గ్రామంలో నూతన రేషన్ దుకాణాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గొల్లపూడి శ్రీనివాస్, రేషన్ డీలర్ మాచర్ల వాణి, గ్రామ పెద్దలు గోగిరెడ్డి వెంకటరెడ్డి, సారిక పెద రామయ్య, గుండు దేవదాసు, వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, రంగా, రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



మిట్స్ కళాశాలలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

చిలుకూరు : అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, కవితా జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఉమామహేశ్వరరావు, మాదాల శ్రీధర్, రఘు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు నమోదుపై అవగాహన**

కోదాడరూరల్ : అర్హులైన ప్రతిఒక్కరూ ఈ నెల 19వ తేదీ లోగా ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని ఆర్డీఓ సూర్యానారాయణ తెలిపారు. బుధవారం చెక్ యువర్ ఓటు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కూరగాయాల మార్కెట్, బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.సాయాగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## ‘ఆయుష్మాన్ భవ’ను సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ : ఆయుష్మాన్ భవ ప్రారంభోత్సవాన్ని టీవీలో వీక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైద్యులు

కోదాడ : ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష కోరారు. బుధవారం తెలంగాణలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వర్చువల్ మీటింగ్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో శిరీష పాల్గొని కార్యక్రమాన్ని టీవీలో వీక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యశాల సుపరింటెండెంట్ నర్సింహ, వైద్యులు సురేష్, విజయ్, రాకేష్, వైష్ణవి, సుమాంజలి, మంగమ్మ, బీఆర్ఎస్ నాయకుడు వనపర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని వర్చువల్‌గా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన టీవీలో వీక్షించారు. డీసీహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ కరుణ్ కుమార్, డాక్టర్‌లు ప్రవీణ్ కుమార్, రవిగౌడ్, అప్పిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష



మునగాల : దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల : ఈనెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం రెండవ రోజు కొనసాగింది. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొత్తపల్లి అంజయ్య, లంజేపల్లి శ్రీను , రవి, సైదులు, గోవింద్ పాల్గొన్నారు.

**బీజేపీకి తగిన గుణపాఠం చెప్తాం**

కోదాడరూరల్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకపోతే బీజేపీకి తగిన గుణపాఠం చెప్తామమని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ హెచ్చరించారు. కోదాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష బుధవారం 5వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో చిన్నకోటయ్య, కోటయ్య, ఏసోబు, అశోక్ ఉన్నారు.

నేరేడుచర్ల : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ కొండపల్లి ఆంజనేయులు కోరారు. బుధవారం నేరేడుచర్లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి ప్రసాద్, వినోద్, శ్రీను, సైదులు, విజయ్, నాగరాజు, సురేష్, అంజి, వెంకటి, శ్రీను, సైదులు తదితరులు ఉన్నారు.

చిలుకూరు : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, వడ్డేపల్లి రామకృష్ణ, లచ్చయ్య, బాలు, వీరబాబు, సైదులు, సిద్దు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు



మఠంపల్లి : చౌటపల్లిలో లింగారెడ్డి స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మఠంపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండు నాయక్ అన్నారు. బుధవారం సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చౌటపల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దళ కమాండర్ దివంగత ఇరిగెల లింగారెడ్డి స్మారకస్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, సీనియర్ నాయకులు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, కర్నూరపు వెంకటరెడ్డి, కంటు కోటయ్య, పాడిశెట్టి రాము, చల్లా లింగయ్య, శంభయ్య, గుండప్ప, సత్యం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పేదల భూములను లాక్కుంటున్న ప్రభుత్వం**

గరిడేపల్లి : తెలంగాణ సాయుధ పోరాటానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు సంబంధం లేదని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. బుధవారం మండలంలోని పొనుగోడులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. పేదలు భూ పోరాటాలు చేసి భూములను సాధించుకుంటే రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు నందిపాటి మట్టయ్య, దోసపాటి భిక్షం, పటాన్, మైబెల్లి, సైదులు, రామ్, తిరుపతయ్య, మల్సూర్ అలీ, వెంకటప్పయ్య, రాములు, నర్సయ్య, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని గంటవారిగూడెంలో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రావుల సత్యం, ఎ.లక్ష్మి, శ్రీను, అంబటి భిక్షం, సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

### సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



బ్రహ్మం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

మునగాల : తెలంగాణ కోసం జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఓయూ జేఏసీ నాయకుడు కందుల మధు డిమాండ్ చేశారు. మండలంలోని ఆకుపాములలో అమరుడైన విద్యార్థి నాయకుడు బాలెబోయిన బ్రహ్మం చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకుడు ఎస్ఎం.శ్రీకాంత్, మండల కోఆర్డినేటర్ పోలంపల్లి బాబు, విద్యార్థి సంఘం నాయకులు పోలంపల్లి సైదులు, శ్రీను, కేశగాని ఉపేందర్, మధు, రమేష్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, నాయకులు గెల్లి రవి, భాస్కర్, యడ్ల విజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాస కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దేవాలయంలో స్వామివార్ల విగ్రహాలకు పూలలు, పట్టు పీతాంబ్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి, అనంతరం కల్యాణ ఘట్టం పూర్తిగావించారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

### నల్లబ్యాడ్జీలతో టీడీపీ నిరసన

హుజూర్‌నగర్ : మాజీ సీఎం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ బుధవారం హుజూర్‌నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు, నాయకులు నాగయ్య, రోషపతి, కనక రత్నం, గోపి, నాగరాజు, రాములు, వంశీ, బాలాజీ పాల్గొన్నారు.


### అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కేసీఆర్ కృషి

గరిడేపల్లి : తెలంగాణలో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెం సెక్టార్ పరిధిలోని వెలిదండలో జరిగిన పోషణ మాసోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదోని పద్మ, బోజమ్మ, సూపర్‌వైజర్ నాగమణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఉన్నారు.

### గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నేరేడుచర్ల : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి, పరిశీలకులు మన్సూర్‌అలీ అన్నారు. బుధవారం వారు నేరేడుచర్లలో పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన 15 వార్డుల బూత్ కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, వీరయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మార్కెండేయ, కౌన్సిలర్ బాషా, నాయకులు మంగయ్య, వెంకటేశ్వర్లు, భరత్, సుందరయ్య, సైదిరెడ్డి, చంద్రయ్య, రాములు, కళావతి, ఖైరూన్ తదితరులు ఉన్నారు.

### కమిటీ ఆధ్వర్యంలోనే ఆలయ నిర్వహణ



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామస్తులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయి శివారులో గల మహాలక్ష్మి ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులతో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించుకున్నామని, యాదా గురునాథం తన ఒక్కడితోనే గుడి నిర్మాణం సాధ్యమైందని అనడం సరికాదన్నారు. అతన్నే ఆలయ చైర్మన్‌గా నియమించామని, కానీ అతను గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా ట్రస్ట్ ఏర్పాటు చేసుకున్నానని తెలపడం గ్రామస్తులకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లేనని అన్నారు. ఆలయ నిర్మాణానికి అప్పులు తీసుకోచ్చానని అంటున్నాడని ఆ అప్పులు చూపిస్తే తామే కడతామని అన్నారు. మరో 20 రోజుల్లో కమిటీతో కలిసి పనిచేయకపోతే అతన్ని తొలగించి మరొకరిని ఎన్నుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గాయం శ్రీనివాసరెడ్డి, బాలేబోయిన వెంకయ్య, యాదా ఉపేందర్, వేలాద్రి, రామారావు, వెంకన్న, అచ్చిరెడ్డి, లచ్చిరెడ్డి, ఉపేందర్‌రావు, సత్యనారాయణ, బి.చంద్రయ్య , పుల్లయ్య, తిరపయ్య తదితరులు ఉన్నారు.

### సమాజంపై అవగాహన కలిగి ఉండాలి



జూలూరి గౌరీశంకర్‌ను సన్మానిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

అనంతగిరి : సమాజంపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి తాను చదువుకున్న పాఠశాల గురించి చర్చించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుండాలని, వాటిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం భారతి, పీఈటీ కొండలు, ఉపాధ్యాయులు గఫార్, రేణుక, సుకన్య, కృష్ణవేణి, అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**కోతుల బెడదను నివారించాలి**

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కోతుల బెడదను నివారించాలని ఆ వార్డు కౌన్సిలర్ కోదమగుండ్ల సరిత డిమాండ్ చేశారు. బుధవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి ఇటీవల రూ.20 వేలు వెచ్చించి కోతుల నివారణకు కొండముచ్చును తీసుకువచ్చారని, కానీ అది ఎక్కడ ఉందో కూడా తెలియడం లేదన్నారు. అధికారులు స్పందించి కొండముచ్చును కోతుల బెడద ఉన్న చోట తిప్పాలని డిమాండ్ చేశారు.

**ఆరుతడి సాగుతో అధిక దిగుబడులు**

గరిడేపల్లి : ఆరుతడి సాగు విధానంతో అధిక దిగుబడులు సాధించొచ్చని కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్, స్వామి వివేకానంద సంస్థ జిల్లా మేనేజర్ జిషాన్ అన్నారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెంలో ఎంపీటీసీ ఎస్‌కె మున్నీషాబేగంచాంద్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సూపర్‌వైజర్ నర్సింహారావు, గరిడేపల్లి కోఆర్డినేటర్ కొండ సైదులుగౌడ్, రైతులు వెంకటేశ్వర్లు, సోమయ్య, నర్సింహారావు, నాగయ్య, వెంకటేష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

**భూసార పరిరక్షణకు కృషిచేయాలి**

గరిడేపల్లి : సేంద్రియ వ్యవసాయంతో భూసార పరిరక్షణకు కృషిచేయాలని నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ రిజినల్ మార్కెటింగ్ మేనేజర్ సిద్ధప్ప అన్నారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ రిజినల్ మార్కెటింగ్ లిమిటెడ్, హైదరాబాద్ వారి సహకారంతో ఆరోగ్య పరిరక్షణ– సేంద్రీయ వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువులు మందులకు సమానంగా పని చేస్తాయని తెలియజేశారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమార్ మాట్లాడుతూ రైతులు ఎరువులు, క్రిమీసంహారక మందులు అధిక మోతాదులో వాడటంతో ఖర్చు పెరిగి ఆదాయం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మృతిక శాస్త్రవేత కిరణ్, ఎన్ఎఫ్ఎల్ అసిస్టెంటు మేనేజర్ విజయ్‌కుమార్, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ మృత్యుంజయ దాస్, కేవీకే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, ఆదర్శ్, మాధురి, సుగంధీ రైతులు పాల్గొన్నారు.

**ఉన్నత స్థాయిలో నిలవాలి**



అధికారులు అందజేసిన చెక్కులతో విద్యార్థులు

గరిడేపల్లి : విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని కెనరా బ్యాంకు మేనేజర్ శివశంకర్ అన్నారు. బుధవారం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో విద్యా జ్యోతి కింద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.